


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
ఫిబ్రవరి 26, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-



## ఏపీలోని నౌకాశ్రయాన్ని కలిపేలా ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా మార్గాన్ని ఏర్పాటు చేస్తాం: రేవంత్

**ప్రపంచ లైఫ్ సెన్సెస్ రాజధానిగా హైదరాబాద్ మారిందన్న రేవంత్**

**పరిశోధనలు, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తున్నామన్న ముఖ్యమంత్రి**

**పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని మారుస్తామన్న రేవంత్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నౌకాశ్రయాన్ని కలిపేలా ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా మార్గాన్ని ఏర్పాటు చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహిస్తోన్న బయో ఆసియా సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, హైదరాబాద్ ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా మారిందని అన్నారు. ఈ సదస్సుతో హైదరాబాద్‌కు అంతర్జాతీయంగా పేరు వచ్చిందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ప్రపంచ ప్రసిద్ధ ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్, బయోటెక్ కంపెనీలు ఉన్నాయని అన్నారు. పరిశోధనలు, ఆవిష్కరణలను ప్రోత్సహించేలా తమ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్యపై పెట్టుబడులు బాగా పెరిగాయని వివరించారు. ఎందరో శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, ఇంజినీర్లను తయారుచేశామని పేర్కొన్నారు. నిపుణుల కృషితో జీనోమ్ వ్యాలీని ఏర్పాటు చేసుకున్నామని ఆయన తెలిపారు. పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని మారుస్తామని ఆయన అన్నారు. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ సహా భారీ ప్రాజెక్టులు వస్తున్నట్లు చెప్పారు. భారత ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా హైదరాబాద్ మారిందని అన్నారు. దేశంలోనే అత్యధిక ఎలక్ట్రానిక్ వాహనాల విక్రయం హైదరాబాద్?లోనే నమోదవుతోందని అన్నారు. తెలంగాణ ఆర్టీసీలోకి 3 వేల ఎలక్ట్రిక్ బస్సులను తీసుకువస్తున్నామని ఆయన అన్నారు. ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా చేస్తామని తెలిపారు. ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాల్లో హైదరాబాద్ ఒకటి అనేలా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. చైనా ప్లస్ వన్ అవసరాలు తీర్చే కేంద్రంగా నగరాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రపంచం నలుమూలల నుండి పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్‌ను రేడియల్ రోడ్లతో అనుసంధానం చేస్తామని అన్నారు. రేడియల్ రోడ్లకు ఇరువైపులా క్లస్టర్లను అభివృద్ధి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో మెగా డ్రైపోర్టును అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఆవిష్కరణలు పరిశోధన, తయారీ, నైపుణ్యాల కేంద్రంగా హైదరాబాద్ మారాలని ఆకాంక్షించారు. అమెజాన్ సంస్థ హైదరాబాద్‌లో తన కార్యకలాపాలను విస్తరించిందని

(మిగతా 2వ పేజీలో)



మా పాఠకులకు, రిపోర్టర్లకు,
శ్రేయోభిలాషులకు, మిత్రులకు
శివరాత్రి శుభాకాంక్షలు.
ఈ పండుగ రోజు
ఆ పరమశివుని
ఆశీస్సులు మీపై
ఉండాలని కోరుకుంటూ..

ఎడిటర్ బి. శ్రీధర్‌యాదవ్



## గవర్నర్ అంటే అంత లెక్కలేనితనమా?: పవన్‌కల్యాణ్

**ఏపీ అసెంబ్లీ సమావేశాల ప్రారంభం రోజున గవర్నర్ ప్రసంగం**

**తీవ్ర నిరసనలు తెలిపిన వైసీపీ సభ్యులు**

**నేడు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ**

**వైసీపీ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేసిన పవన్ కల్యాణ్**



ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజున గవర్నర్ ప్రసంగం సందర్భంగా వైసీపీ సభ్యులు వ్యవహరించిన తీరుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో స్పందించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై నేడు అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా పవన్ ప్రసంగిస్తూ... గౌరవ గవర్నర్ గారు ప్రసంగిస్తుంటే వైసీపీ నేతలు దారుణంగా ప్రవర్తించారని మండిపడ్డారు. ఇలాంటి నేతలను ఇన్ని సంవత్సరాలుగా చంద్రబాబునాయుడు గారు ఎలా తట్టుకుని నిలబడగలిగారా? అని నిన్నటి ఘటన తర్వాత నాకనిపించింది అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. చంద్రబాబు గారికి హ్యాట్సాఫ్.. అలాంటి వారిని ఎదుర్కోవాలంటే ఎంతో ధైర్యం, తెగువ ఉండాలి. నిన్న సభలో గొడవ చేసిన వైసీపీ నేతలు... గవర్నర్ గారు సుప్రీంకోర్టు జడ్జిగా ఉన్నప్పుడు ఆయన కళ్లలోకి చూడగలిగేవారా? చట్టాలు చేయాల్సిన వారే ఉల్లంఘిస్తే ఎలా? నిబంధనలు మాకు పట్టవనేలా వైసీపీ నాయకులు ప్రవర్తిస్తున్న తీరు ప్రజలంతా గమనిస్తున్నారు. గత ఐదేళ్లుగా వారు చేసిన అరాచకాలు, దౌర్జన్యాలు, గొడవలు భరించలేకే ప్రజలు మా మీద నమ్మకంతో ఇంతటి బాధ్యతనిచ్చారు. పరిపాలనలో

(మిగతా 2వ పేజీలో)



## 'అప్పుడు సీబీఐ దర్యాప్తు అంటూ హూరెత్తించారు.. ఇప్పుడు ఆ ఊసే లేదే'

::: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



## ప్రభుత్వానికి రూ.2వేల కోట్ల నష్టం.. ఢిల్లీ మద్యం పాలసీపై కాగ్ రిపోర్ట్

ఢిల్లీ : దేశ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ కుంభకోణంతో ప్రభుత్వానికి రూ.2002 కోట్ల రూపాయల నష్టం వాటిల్లినట్లు కాగ్ నివేదిక తెలిపింది. ఢిల్లీ అసెంబ్లీలో బీజేపీ ప్రభుత్వం కాగ్ నివేదికను ప్రవేశపెట్టింది. తాజా కాగ్ నివేదికతో కోర్టు విచారణ మరింత బలోపేతం అవుతుందని బీజేపీ వర్గాలు అంటున్నాయి. కాగా, నవంబర్ 2021 నుంచి సెప్టెంబర్ 2022 వరకు నూతన మద్యం విధానం కొనసాగింది. కుంభకోణం వెలుగు చూడడంతో నూతన మద్యం విధానం రద్దయ్యింది. ఈ లిక్కర్ స్కామ్‌లో అరవింద్ కేజ్రీవాల్ , మనీష్ సిసోడియా, కవిత సహా పలువురు కీలక నేతలు జైలు శిక్షను అనుభవించారు.

## ఎస్ఎల్‌బీసీ దేశంలోనే అత్యంత క్లిష్టమైన సొరంగం: సహాయక చర్యలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సొరంగంలో చిక్కుకున్న వారి ప్రాణాలను కాపాడేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నాం**

**ప్రభుత్వం పరంగా చేయాల్సినదంతా చేస్తున్నామన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**బీఆర్ఎస్ హయాంలో జరిగిన ప్రమాదాలపై రాజకీయాలు చేయలేదన్న మంత్రి**



దేశంలోనే ఎస్ఎల్‌బీసీ అత్యంత క్లిష్టమైన సొరంగమని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సొరంగంలో చిక్కుకుపోయిన వారి ప్రాణాలను కాపాడేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నామని ఆయన అన్నారు. ఎస్ఎల్‌బీసీ వద్ద జరుగుతున్న సహాయక చర్యలపై ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం పరంగా చేయాల్సిందంతా చేస్తున్నామని అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు రేపు మరికొందరు నిపుణులు రానున్నారని తెలిపారు. ఎన్జీఆర్ఐ, బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ నిపుణులు వస్తున్నట్లు చెప్పారు. ఆర్మీ, నేవీ, జీఎస్ఐ, ఎన్డీఆర్ఎఫ్ సంస్థలకు చెందిన నిపుణులు ఈ సహాయక చర్యల్లో

(మిగతా 2వ పేజీలో)

# 5 లక్షల కొత్త కొలువులు!

## బయో ఆసియా 2025 సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఫార్మా, లైఫ్ సైన్స్, బయోటెక్ కంపెనీలు

## రెండురోజుల సదస్సు ప్రారంభించిన సీఎం.. రాష్ట్రంలో కొత్తగా లైఫ్ సైన్సెస్ వర్సిటీ: మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్: లైఫ్ సైన్సెస్ రంగంలో పెట్టుబడుల సాధన ద్వారా రాష్ట్రంలో 5 లక్షలకు పైగా కొత్త ఉగ్యోగాలను సృష్టించాలని తమ ప్రభుత్వం భావిస్తోందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తెలిపారు. ఔటర్ రింగు రోడ్డుతో పాటు కొత్తగా నిర్మితమయ్యే రీజినల్ రింగు రోడ్డు నడుమ ఫార్మా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఇటీవల దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా తెలంగాణ రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించిందని వెల్లడించారు. తద్వారా విభిన్న రంగాల్లో సుమారు 50 వేల ఉద్యోగాల కల్పన జరుగుతుందన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో గత ఏడాది 150కి పైగా ప్రాజెక్టుల్లో రూ.40 వేల కోట్ల పెట్టుబడులు సాధించామని వివరించారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం ప్రారంభమైన రెండురోజుల 'బయో ఆసియా 2025' సదస్సును సీఎం ప్రారంభించి మాట్లాడారు. 'ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులో భాగంగా గ్రీన్ ఫార్మాసిటీ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇప్పటికే దిగ్గజ ఫార్మాస్యూటికల్ కంపెనీలు అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశాయి. జర్మన్ కంపెనీ మిల్టెనీ బయోటెక్ జీనోమ్ వ్యాలీలో సెల్, జీన్ థెరపీని ప్రారంభించింది. కొత్తగా 4 బహుళ జాతి లైఫ్ సైన్సెస్ కంపెనీలు కూడా తెలంగాణలో అడుగు పెడుతున్నాయి. గడిచిన 25 ఏళ్లలో ఫార్మా, తయారీ, ఐటీ, డిజిటల్ హెల్త్ రంగాల్లో పవర్‌హౌస్‌గా హైదరాబాద్ ప్రసిద్ధి చెందింది. ప్రపంచంలో పేరొందిన అనేక ఫార్మా, హెల్త్‌కేర్, లైఫ్ సైన్స్, బయోటెక్ కంపెనీలు హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నాయి. పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలపై కృషి చేసే సంస్థలను ప్రోత్సహిస్తూ శాస్త్ర, సాంకేతిక నిపుణులను తయారు చేయడంతో పాటు జీనోమ్ వ్యాలీ ఏర్పాటు చేసుకున్నాం. ఏటా జరిగే బయో ఆసియా సదస్సులు హైదరాబాద్‌ను ప్రపంచ లైఫ్‌సైన్సెస్ రాజధానిగా నిలబెట్టాయి. ఆరోగ్య రక్షణ రంగం భవిష్యత్తును నిర్దేశించటంతో పాటుం ప్రపంచానికి మార్గదర్శనం చేసే కార్యక్రమంగా 'బయో ఆసియా' దేశ విదేశాలను ఆకర్షిస్తోంది..' అని ముఖ్యమంత్రి చెప్పారు.

### ఫ్యూచర్, ఏఐ సిటీల్లో భారీ ప్రాజెక్టులు

'రాబోయే పదేళ్లలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నాం. హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాలో సేవల రంగాన్ని ప్రోత్సహిస్తూ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీలో అనేక భారీ ప్రాజెక్టులు చేపడుతున్నాం. దేశంలోనే ఎక్కువ ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకంతో హైదరాబాద్ ఈవీ రాజధానిగా అవతరించింది. ఆర్టీసీలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశ పెడుతున్నాం. ఔటర్, ట్రిపుల్ ఆర్‌ను రేడియల్ రోడ్లతో అనుసంధానం చేసి ప్రపంచంలోనే అతిపెద్ద మాన్యుఫాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దుతాం. 'చైనా ప్లస్ వన్' అవసరాలు తీర్చే కేంద్రంగా అభివృద్ధి చేసి ప్రపంచం నలుమూలల నుంచి పెట్టుబడులు ఆహ్వానిస్తాం. తెలంగాణలో మెగా డ్రైపోర్టును అభివృద్ధి చేసి ఏపీలోని 'సీ పోర్టు'తో రైలు, రోడ్డు మార్గాల ద్వారా అనుసంధానిస్తాం. తెలంగాణను బయో సైన్సెస్, బయోటెక్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ప్రపంచంలోనే అత్యుత్తమ పర్యావరణ వ్యవస్థకు చిరునామాగా అభివృద్ధి చేస్తాం..' అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో కొత్తగా లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీని



ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. సంబంధిత పరిశ్రమల భాగస్వామ్యంతో సైన్స్ అండ్ టెక్నాలజీలో ప్రపంచ స్థాయి నిపుణులను తయారు చేసేలా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా కోర్సులకు రూపకల్పన చేస్తామని చెప్పారు. 'లైఫ్ సైన్సెస్ రంగంలో రెండు దశాబ్దాల క్రితం మొదలైన తెలంగాణ ప్రస్థానాన్ని విశ్వవ్యాప్తం చేస్తాం. రాబోయే రోజుల్లో జీనోమ్ వ్యాలీని "హార్ట్ ఆఫ్ ది లైఫ్ సైన్సెస్"గా అభివృద్ధి చేస్తాం. రాష్ట్రంలో లైఫ్ సైన్సెస్ రంగం ద్వారా 51 వేల మంది ప్రత్యక్షంగా, 1.5 లక్షల మంది పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా తయారయ్యే జనరిక్ మందుల్లో 20 శాతం, వాక్సీన్ల ఉత్పత్తిలో 40 శాతం వాటా తెలంగాణ కలిగి ఉంది. 200కు పైగా దేశాలకు ఏటా 5 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి. ఏఐ, క్వాంటం, రోబోటిక్స్ తదితర నూతన టెక్నాలజీల సాయంతో రోగుల అవసరాలకు అనుగుణంగా, వారికి త్వరగా స్వాంతన చేకూరేలా ఔషధాల సామర్థ్యాన్ని పెంచే పరిశోధనలపై ప్రత్యేకంగా దృష్టి సారించాం. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి వ్యయంతో మౌలిక సదుపాయాల పరంగా హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరంగా తీర్చి దిద్దుతాం. అసోసియేషన్ ఆఫ్ కాంట్రాక్టు రీసెర్చ్, డెవలప్మెంట్ అండ్ మాన్యుఫాక్చరింగ్ ఆర్గనైజేషన్స్ (సీఆర్డీఎంవో) తన ప్రధాన కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తుంది..' అని మంత్రి చెప్పారు. ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌లాండ్ గవర్నర్ జానెట్ యంగ్, వివిధ ఫార్మా, లైఫ్ సైన్సెస్ సంస్థల ప్రతినిధులు రాజీవ్‌శెట్టి, డాక్టర్ సాధన జోగ్లేకర్, జీవీ ప్రసాద్, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ తదితరులు ప్రసంగించారు.

# ఓ ఔట్సోర్సింగ్ ఉద్యోగి అంతులేని అవినీతి కథ ఇది!

- ఈ అవినీతి ఉద్యోగికి అండగా నిలిచింది ఎవరు?... ఇన్నాళ్లుగా సాగించిన అక్రమాలపై విచారణ ఎందుకు జరపడం లేదు ??
- 24 వేల జీతం పొందే ఔట్సోర్సింగ్ ఉద్యోగికి ఆదాయానికి మించిన ఆస్తులు... అతడి అవినీతి అక్రమాలపై ఏసీబీ దృష్టి సారించాలి
- ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేస్తామంటున్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది



( వార్త మిర్రర్ ప్రతినిధి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా)

- మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా డిహెచ్ఎంవో కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పని చేసిన వ్యక్తి గతంలో అన్ని తానై వ్యవహరించి ప్రస్తుతం, బదిలీ అయినా జిల్లాలో ఇంకా తన అవినీతి కార్యకలాపాలను కొనసాగిస్తున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో జిల్లాలో విధులు నిర్వహించిన సమయంలో సొంతంగా అతగాడికి ఓ లగ్జరీ కారు... కారు కు ఒక డ్రైవర్, తానే డీఎంహెచ్ఓ అన్నట్లుగా ధర్పం...
- ప్రయివేట్ ఆసుపత్రులను, ల్యాబ్ లను తనిఖీలు, ల్యాబ్ లు, ఆసుపత్రుల అనుమతుల రెన్యువల్ కోసం వారి వద్ద నుంచి పెద్ద ఎత్తున మామూళ్లను వసూలు చేసి, జిల్లా వైద్యశాఖ అధికారులకు ఇచ్చింది కొంతైతే, తాను నొక్కింది ఎక్కువగానే ఆరోపణలు వినిపిస్తున్నాయి.
- కేవలం 24 వేల జీతం తీసుకునే ఔట్ సోర్సింగ్ ఉద్యోగి పెద్ద ఎత్తున ఆస్తులు కూడా బెట్టడం సాధ్యమేనా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి . కానీ గతంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డీఎంహెచ్వో కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా విధులను నిర్వహించి, ఇటీవల వెల్లువెత్తిన అవినీతి ఆరోపణలకు బదిలీ అయినా సదరు ఉద్యోగి కి ఎల్బీనగర్ లో బహుళ అంతస్తుల భవనంతో పాటు, నాగారంలో ఒక డూప్లెక్స్ విల్లా, బండ్లగూడలో ఒక డూప్లెక్స్ విల్లా, నాగోల్ వద్ద ఒక డూప్లెక్స్ విల్లా, అతని సొంతూరైన భువనగిరి యాదాద్రి జిల్లా లో సొంత ఇల్లు తో పాటు భూములు,పొలాలు ఎక్కడినుంచి వచ్చాయని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందే ప్రశ్నిస్తున్నారు .
- వైద్య ఆరోగ్యశాఖలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న వ్యక్తి కి ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టిన, ఏ సీ బీ అధికారులు అతడి ఆదాయ వనరులపై ఎందుకు దృష్టి సాధించడం లేదో అర్థం కావడం లేదనివైద్య ఆరోగ్యశాఖ విభాగం సిబ్బంది ప్రశ్నిస్తున్నారు..
- పుట్టుకతోనే సదరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఏమైనా ఆగర్భ శ్రీమంతుడా?, అంతటి శ్రీమంతుడు అయితే ఔట్సోర్సింగ్ ఉద్యోగం చేయాల్సిన అవసరం ఏమొచ్చిందన్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రశ్నలకు సమాధానాలు కరువయ్యాయి .
- సదరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగి పేరు చెప్తేనే హాస్పటల్ యాజమాన్యాలు హడలిపోవడమే కాకుండా, ఎవరు కూడా ధైర్యంగా ముందుకు వచ్చి అతని అవినీతి అక్రమాలపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయకపోవడంతో, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గతంలో షాడో డిఎంహెచ్వో గా వ్యవహరించాడన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.
- భువనగిరిలోని గవర్నమెంట్ ఆసుపత్రి ల్యాబ్ లో పనిచేసే ఒక వ్యక్తిని కలెక్షన్ ఏజెంటుగా నియమించుకొని ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబ్ ల యాజమాన్యాల వద్ద నుంచి సదరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగి పెద్ద ఎత్తున ఆమ్యామ్యాలు దండుకున్నట్లు సమాచారం.
- కరోనా టైం లో ఒక ఆసుపత్రి వద్ద నుండి సదరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అక్షరాల లక్షల రూపాయల వసూలు చేసినట్టు ఫిర్యాదులు ఉన్నాయి .
- ఉప్పల్ నుండి ఘట్కేసర్ వరకు ఏ ఆస్పత్రిలోనైనా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిఎంహెచ్ ఓ పేరిట ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అడ్డ గోలుగా వసూళ్ల కు పాల్పడ్డట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి
- సదరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అవినీతి, అక్రమాలన్నింటిపై విచారణ జరిపించాలని వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులే డిమాండ్ చేస్తున్నారు... అతడి అవినీతి అక్రమాలపై ఏసీబీ అధికారులకు ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తామంటూ వెల్లడి
- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో ఔట్సోర్సింగ్ అధికారి గా పనిచేసే బదిలీ అయినప్పటికీ, ఇంకా జిల్లా లో తన అవినీతి అక్రమాలను కొనసాగిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అవినీతి భాగోతంపై

**వార్తమిర్రర్ దినపత్రికలో వరుస కథనాలు..త్వరలో**



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించాలి ::: తెలంగాణ బిసి జర్నలిస్ట్ ఫోరం

హైదరాబాద్, వార్త మిర్రర్ : ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు బిసి జర్నలిస్ట్ లు ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ బిసి జర్నలిస్ట్ ఫోరం విజ్ఞప్తి చేసింది. మంగళవారం సామ్రాట్ కాంప్లెక్స్ ల జర్నలిస్ట్ ఫోరం సమావేశమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర లో ఈ నెల 27 న జరిగా బోయే ఎమ్మెల్సీ ఎన్నికలపై సమావేశం చర్చింది. రాష్ట్రంలో బీసీలను ఐక్య పరచడా నికి త్వరలో జర్నలిస్టులు,కవులు, రచయితలు , కళాకారులతో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని సమావేశం నిర్ణయించ్చింది. రాబోయే రోజుల్లో వెనుకబడిన కులాల ఓటు బ్యాంక్ తో రాజ్యాధి కారం సాదించడానికి ఎంతో దోహద పడుతుందని అభిప్రాయ పడ్డారు. ఈ సమావేశం కంటే ముందు జిల్లా మండల స్థాయిలో పోరం సభ్యత్వం చేపట్టాలబీ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఎన్నికలతో బిసి ల శకం ప్రారంభమవుతుందని సమావేశం అభిప్రాయపడింది. రాష్ట్ర రాజకీయాలను రేపటి భవిష్యత్తులో బీసీల శాశించనున్నారని సమావేశం లో నేతలు అభిప్రాయపడ్డారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీలకతీతంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలంతా సంఘటితమై గెలిపిస్తేనే బిసీ లకు ఉనికి ని చాటగలుగుతామన్నారు. ఈ సమావేశములో సినీయర్ జర్నలిస్ట్ డాక్టర్ అసూరా, వర్కింగ్ ప్రసిడెంట్ శ్రీనివాస్ గౌడ్ , ప్రసిడెంట్ నీలం వెంకన్న, ప్రధాన కార్యదర్శి బద్దుల శ్రీధర్ యాదవ్, ఆర్గన్మెజయింగ్ కార్యదర్శి దొమ్మాట వెంకన్న, సంయుక్త కార్యదర్శి మహేశుని లక్ష్మయ్య నేత పాల్గొన్నారు.



## శివ స్వాములను సన్మానించిన మాజీ కార్పొరేటర్ అనిల్ యాదవ్

బాలాపూర్, వార్త మిర్రర్ : మీర్ పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడ కమల నెహ్రూ నగర్ కాలనీ శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ దేవాలయ ప్రాంగణంలో శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర 41 రోజుల బ్రహ్మ చర్య శివ దీక్షలు పూర్తి చేసుకొని జ్యోతిర్ముడి కొట్టుకొని శివ స్వాములు స్వయం భూ జ్యోతిర్లింగం శ్రీశైల క్షేత్రం మూల విరాట్టు శ్రీ భ్రమరాంబికా సమేత శ్రీ మల్లికార్జున స్వామి దర్శనార్థం బయలుదేరారు. ఈసందర్భంగా తాజా మాజీ కార్పొరేటర్ శ్రీ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ సుమారు 30 మంది శివ దీక్షా స్వాములందరిని శాలువాలతో సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అక్కడే శివ స్వాములు నిర్వహించిన శ్రీ మల్లికార్జున స్వామి వారి జ్యోతిర్లింగ పడిపూజలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ శ్రీమతి శ్రీ గడ్డమీదీ రేఖ లక్ష్మణ్ ముదిరాజ్ దంపతులు, తెలంగాణ ఉద్యమకారుడు, కాంటెస్టెడ్ కార్పోరేటర్ బొమ్మకంటి దయానంద్ ముదిరాజ్, జిల్లెలగూడ శ్రీ మత్స్యవేంకటేశ్వర స్వామి దేవాలయ మాజీ డైరెక్టర్, సీనియర్ శివ గురుస్వామి బొమ్మరబోయిన యాదగిరి ముదిరాజ్ , జిల్లెలగూడ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు అలగోని కూమార్ ముదిరాజ్, శివ దీక్షా గురుస్వాములు మేకల కృష్ణ ముదిరాజ్, దారుణ శివ శంకర్ నేత , శ్రీరాముల చంద్రయ్య ముదిరాజ్, వనం సాయి కిరణ్ ముదిరాజ్ , వత్తేవర్ శంకర్ నాయక్ , శ్రీరాముల వెంకటేష్ ముదిరాజ్, ఏర్పుల శివ ముదిరాజ్ , స్థానిక నాయకులు మెరుగు ముత్తయ్య ముదిరాజ్, రాధాకృష్ణ ముదిరాజ్ , మొండి మల్లేష్ శివ దీక్షా స్వాములు , భక్తులు పాల్గొన్నారు.

## ఏపీలోని నౌకాశ్రయాన్ని కలిపేలా ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా మార్గాన్ని ఏర్పాటు చేస్తాం: రేవంత్

తెలిపారు. ఆయా కంపెనీలు ఇక్కడి అనుకూలతలను, ప్రభుత్వ సహకారాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావాలని దిగ్గజ కంపెనీలను కోరుతున్నామని అన్నారు. సులభతర పారిశ్రామిక విధానంతో మద్దతిచ్చేందుకు కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు. దేశ విదేశాల నుంచి పెట్టుబడుల ఆకర్షణలో నెంబర్ వన్‌గా ఉన్నామని చెప్పారు. ఇక్కడ అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పన ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దావోస్ వేదికగా రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించామని అన్నారు. విభిన్న రంగాల్లో 50 వేల ఉద్యోగాలు రానున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. లైఫ్ సైన్సెస్‌లో గత ఏడాది రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని అన్నారు. 150కి పైగా ప్రాజెక్టుల్లో ఈ పెట్టుబడులు వచ్చాయన్నారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఫార్మా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఐదు లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. గ్రీన్, ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోందని ఆయన అన్నారు. పెద్ద పెద్ద కంపెనీలు ఎంవోయూలు చేసుకున్నట్లు చెప్పారు. మరో నాలుగు ఎంఎన్‌సీలకు స్వాగతం పలుకుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. పాతికేళ్లుగా హైదరాబాద్‌కు ఫార్మా, ఐటీ, డిజిటల్, హెల్త్ పవర్ హౌస్‌గా పేరు ఉందని ఆయన అన్నారు. ఏఐ హెల్త్ కేర్ సమ్మిట్‌ను గత ఏడాది విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు.

## గవర్నర్ అంటే అంత లెక్కలేనితనమా?: పవన్‌కల్యాణ్

సమూల మార్పులు తెస్తున్నాం. ప్రభుత్వానికి తన ప్రసంగం ద్వారా దిశానిర్దేశం చేసిన గవర్నర్ గారికి ధన్యవాదాలు. గత వైసీపీ పాలనలో ఎన్ని ఇబ్బందులుపెట్టినా బలంగా నిలబడగలిగామంటే ప్రజలకు మంచి చేయాలన్న బలమైన ఆకాంక్షే కారణం. 2024 ఎన్నికల తర్వాత మొదటి అసెంబ్లీ సమావేశంలోనే వైసీపీ నాయకులకు తగిన గౌరవం ఇవ్వాలని సీఎం గారు అందరికీ చెప్పారు. అదే బాధ్యతతో మేం మెలుగుతున్నాం. భవిష్యత్తులోనూ ఇదే ప్రజాస్వామ్య స్ఫూర్తిని నింపుకుని సభలో హుందాతనం ప్రదర్శిస్తాం. నిన్న సభలో వైసీపీ చేసిన రాద్ధాంతానికి గవర్నర్ గారు ఇబ్బందిపడి ఉంటే ఆయనకు ప్రభుత్వం తరఫున మనస్ఫూర్తిగా క్షమాపణలు చెబుతున్నాను" అని పవన్ పేర్కొన్నారు.



## పంచాయతీ కార్యదర్శుల డైరీ ఆవిష్కరించిన

### - ఎంపీడీవో - కే ప్రమోద్ కుమార్

సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 25(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్):
యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ నూతన డైరీ క్యాలెండర్ నారాయణపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే ప్రమోద్ కుమార్ చేతుల మీదుగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ అధికారులు, టి పి ఎస్ ఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బి వెంకటేశం మండల అధ్యక్షుడు కే అమరేందర్ జిల్లా కమిటీ సభ్యులు తన్నీరు వెంకటేశ్వర్లు, చెరుకుపల్లి మమత,మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు ఏ లక్ష్మి, జి సువర్ణ ,కోశాధికారి సిహెచ్ సతీష్ కుమార్ పంచాయతీ కార్యదర్శులు ఎస్ సంతోష, ఎన్ వినయ్, పి గంగారాం, లచ్చిరాం, సుభాష్ చంద్రబోస్, బాలకృష్ణ,కె ఊషయ్య, దశరథ, కే నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కోటలో ఖాళీ అయిన ఎమ్మెల్సీ పదవులలో ముదిరాజ్ నాయకులకు కేటాయించాలి

కాంగ్రెస్ నాయకుడు ఎల్. వెంకటేష్ ముదిరాజ్

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటలో ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానాలను ముదిరాజ్ నాయకులకు కేటాయించాలని గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ శేరిలింగంపల్లి నియోజకవర్గం ముదిరాజ్ సేవా సమితి యువత అధ్యక్షులు ఎల్. వెంకటేష్ ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుంది కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగలను చేయడంతో బీసీలలో అత్యధిక జనాభా ముదిరాజ్ సామాజిక వర్గం గా తేల్చడం అభినందనీయం అంటూ తెలియజేశారు చట్టసభలలో ముదిరాజ్ నాయకులు అధిక సంఖ్యలో లేకపోవడం వల్ల ముదిరాజ్ సామాజిక వర్గానికి తీరని లోటుగా భావిస్తున్నాం కాబట్టి ఖాళీ అయినటువంటి ఎమ్మెల్సీ స్థానాలను అలాగే రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన నాయకులకు అవకాశం కల్పించాలని యావత్ తెలంగాణ ముదిరాజ్ సామాజిక వర్గం తరఫున రాష్ట్ర ప్రభుత్వాని కోరడం జరుగుతుందన్నారు.



## వినియోగదారుల చట్టం గురించి ప్రజలకు సంఘాలు అవగాహన కల్పించాలి

### డిఎస్ఓ వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 25:- (వార్త మిర్రర్)గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వినియోగదారుల రక్షణ చట్టం - 2019 గురించి అవగాహన కల్పించేందుకు వినియోగదారుల సంఘాలు కృషి చేయాలని, చైతన్య పర్చాలని మంగళవారం నల్లగొండ జిల్లా పౌరసరఫరాల అధికారి ఎస్.వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ప్రతిస్పందన వినియోగదారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వినియోగదారుల చైతన్య సదస్సులో ఆయన మాట్లాడుతూ సంఘాలు పట్టణాల్లో, గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. వస్తువు కొనే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సంఘం అధ్యక్షుడు చీతిరాల సాంబశివరావు మాట్లాడుతూ వినియోగదారుడు వస్తువులు కొనేటప్పుడు తగు జాగ్రత్త వహించాలని ధరలు తూకము తోపాటు నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేసి కొనుగోలు చేసిన వస్తువుకు బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సమావేశంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, నల్గొండ జిల్లా వినియోగదాల సంఘాల అధ్యక్షుడు హిమగిరి, ఏలే వెంకటేశ్వర్లు, గురవయ్య, పూర్ణచంద్రరావు, గోళ్ళ రంగయ్య పాల్గొన్నారు



## పెద్ద చెరువును ఎస్సారెస్పీ నీటితో నింపాలి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 25
వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో నీటి కష్టాలు రాకుండా పెద్ద చెరువును ఎస్సారెస్పీ నీటీతో నింపాలని రైతు నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి అన్నారు. రాయికల్ పట్టణ పెద్ద చెరువు ను ఎస్సారెస్పీ డి- 52కెనాల్ నీటితో నింపాలని రాయికల్ తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాహసిల్దార్ కు మంగళవారం రైతులు వినతి పత్రాన్ని అందించారు. గత సంవత్సరం చెరువులో నీటి స్థాయి అధికంగా ఉండేవని కానీ ప్రస్తుతం చెరువులోని నీటి భూగర్భ స్థాయికి చేరేలా ఉందని అన్నారు. త్రాగు, సాగునీటి కష్టాలు రాకుండా అధికారులు ముందస్తు అప్రమత్తమై చెరువులో నీళ్లు నింపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుతారి తిరుపతి, ముత్యం రాజు, మహేష్ గౌడ్, గంగారెడ్డి, రాము, పడాల గోపి, సత్యం, నరేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ ప్రగతికి మూలం సైన్స్

### -జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 25
ఫిబ్రవరి 28 జాతీయ వైజ్ఞానిక దినోత్సవం పురస్కరించుకొని జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని కుమ్మరి పల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనకు విచ్చేసిన జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ మానవ ప్రగతికి మూలం సైన్స్ అని, విద్యార్థి దశ నుంచే సైన్స్ పట్ల ఆసక్తి కనబరచటం ద్వారా నేటి బాలలే భావి శాస్త్రవేత్తలుగా ఎదుగుతారు అని అన్నారు. మండల పరిషత్ అధికారి సుష్మ వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించి విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించి వారిని అభినందించారు. మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ పిల్లలలో సైన్స్ ద్వారా అన్వేషణ దృక్పథం పెంపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ బొప్పారపు మానస, ప్రధానోపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్, ఉపాధ్యాయులు బెజ్జంకి హరిక్రిష్ణ, కడకుంట్ల వినోద్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. మూటపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో సైన్స్ ఫెయిర్ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్పిహెచ్ఎస్ మూటపల్లి లో సైన్స్ ఫెయిర్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఇట్టి సైన్స్ ఫెయిర్ లో విద్యార్థులు రకరకాల సైన్స్ పరికరాలను తయారుచేసి ప్రదర్శించడం జరిగింది. మరియు సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం, విజేతలకు బహుమతులను అందించడం జరిగింది.

## ఎన్నికల ముందు (ఎల్ ఆర్ ఎస్) ఫ్రీగా ఇస్తామని కాంగ్రెస్ మాట తప్పి ప్రజలను మోసం చేస్తుంది

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)ఎన్నికలకు ముందు ఫ్రీ గా ఎల్ఆర్ఎస్ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే మాటతప్పి, తెలంగాణ ప్రజలను మోసం చేశారని డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్ఆర్ఎస్ పై రేవంత్ రెడ్డి అప్పుడో మాట ఇప్పుడో మాట మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉచితంగా (ఎల్ఆర్ఎస్) చేస్తామని ప్రకటించి, ఇప్పుడు ప్రజలను మోసం చేసి మార్చి 31వ తేదీలోపు కడితే 25 శాతం రాయితీ ఇస్తాననడం మాట తప్పటమే అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆనాటి ప్రభుత్వాన్ని ఎల్ఆర్ఎస్ అనేక రకాలుగా విమర్శించిన నేటి మంత్రులు కేసులుకోడా వేశారని,మరి నేడు ఇచ్చిన మాట తప్పి అధికారంలోకి రాగానే ఒక మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. రోజు కూలీ చేసే ప్రజలు, మధ్యతరగతి వాళ్ళు రూపాయి రూపాయి కూడబెట్టి కొన్న స్థలాలపై ప్రభుత్వాలు ఆదాయాలు సమకూర్చుకోవడం సిగ్గుచేటు అని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అని చెప్పుకుంటూ ఇలాంటి నిర్ణయాల వలన సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని, లేని పక్షంలో ప్రజల చేతిలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని అన్నారు.వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు ఉచితంగా (ఎల్ఆర్ఎస్) చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



## పదవతరగతి పరీక్షకేంద్రాల పరిశీలన

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 25
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు, ప్రాథమిక పాఠశాల తదితర పదవతరగతి పరీక్షలు నిర్వహించే కేంద్రాలను జగిత్యాల జిల్లా విద్యాధికారి కె.రాము మంగళవారం పరిశీలించారు. ఆయా కేంద్రాల్లోని వసతులు తరగతి గదులను చూశారు. సి.సి.కేమెరాల అమరిక విద్యుత్ సౌకర్యం తాగునీటి వసతి విద్యార్థులు కూర్చునేందుకు వీలుగా బెంచీలు తప్పని సరిగా ఉండాలని అన్నారు. పరీక్షలు రాయు విద్యార్థులకు తగు వసతి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ములస్తం గంగాధర్, ఇంచార్జ్ ఉపాధ్యాయులు పి.రాజశేఖర్, ఉపాధ్యాయులు అయిత పద్మ, చెరుకు మహేశ్వర శర్మ , గుండేటి తరంగిణి, ఏనుగు రజిత, కె.ప్రశాంత్, పి.రమేష్, అర్షియాఫర్వీన్, ప్రాథమిక ప్రధానోపాధ్యాయులు జి.రమేష్ నర్సయ్య, యల్.రాజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## మహా పూర్ణ కుంభమేళా లో పవిత్ర గంగా నదిలో స్నానం ఆచరించారు- సూదం శేఖర్ సాగర్ మిత్ర బృందం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ప్రయోగ రాజు లో పూర్ణకుంభమేళా పవిత్ర స్నానం ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు సూదం శేఖర్ సాగర్ మిత్రబృందం లక్ష్మణ్, శ్రీను, మురళి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని తెలిపారు. 144 సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ మహా కుంభమేళాకు కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి పవిత్ర త్రివేణి సంఘంలో పుణ్య స్థానాలు ఆచరిస్తే ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు








## సహస్ర వేదిక్ సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ

### - దాత గుంజి నరసింహారావు

సంస్థాన్ నారాయణపుర్, ఫిబ్రవరి 25(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్):
యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ కళాశాల, పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం, 10వ తరగతి విద్యార్థులకు సహస్ర వేదిక్ సేవా సమితి ఆధ్వర్యంలో దాత గుంజి నరసింహారావు (పోయిన సంవత్సరం కూడా ఇదే దాత మండల కేంద్రంలోని నాలుగు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లకు దాతగా సహకరించారు - ఈసారి పాత బ్యానర్ను వినియోగించడం జరిగింది ) సహకారంతో 226 పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేయడం జరిగింది. కళాశాల విద్యార్థులు 200 మంది కి,పదవ తరగతి విద్యార్థులకు 84 మంది కి ఇందులో ఇంతకుముందు ఒక సంస్థ 58 పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేయడం జరిగింది. మిగతా వారికి తక్కువ బడిన సందర్భంగా వారికి మనము ఫుల్ ఫిల్మెంట్ చేయడం జరిగింది, ఈ సందర్భంగా పాఠశాల కళాశాల ,విద్యార్థులకు పరీక్షలలో ప్రథమ స్థానం సంపాదించాలి, అదేవిధంగా దానికి సంబంధించిన మెమరీ పద్ధతులు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ బోధించమని ఈ సందర్భంగా వారు విన్నవించడం జరిగింది , త్వరలో విద్యార్థులకు ఆ అంశాన్ని బోధించడానికి ఒక వ్యక్తిని కూడా పంపించే ప్రయత్నం చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా సమితి బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మోడల్ పాఠశాలలోని మన ఊరి వాళ్ళయినా ఫ్యాకల్టీ కృష్ణ, వెంకట్ కు ధన్యవాదాలు



## సందుపట్ల మల్లయ్య సాగర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి కేతావత్ లాల్ నాయక్

నల్లగొండ వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్)
నల్లగొండ జిల్లా వీటి నగర్ (మాల్ ) గ్రామంలో సందుపట్ల మల్లయ్య సాగర్ గారి కుమారులు రాజేష్ సాగర్, రాము సాగర్, లక్ష్మణ్ సాగర్ గార్లను ఓదార్చి కుటుంబాన్ని పరామర్శించిన. దేవరకొండ నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కేతావత్ లాల్ నాయక్, సందర్భంగా మాట్లాడుతూ సందుపట్ల మల్లయ్య సాగర్ మరణించడం బాధాకరమైన మంచి మనిషిని కోల్పోయామని కుమారులతో తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, మండల అధ్యక్షులు సముద్రాల నగేష్, రామకృష్ణ,నరేందర్ రెడ్డి,కనిగిరి గోవర్ధన్,గొట్టే పర్వతాలు,బాల్ రాజు, గోవిందారాజు తదితరులు పాల్గొన్నారు



## ఆదిలాబాద్ ఉపాధ్యాయునికి పిఎం మోడీ ప్రశంసల జల్లు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 25
మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో మాట్లాడుతూ తెలంగాణలోని ఆదిలాబాద్ కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ)ని వాడుతున్న తీరును ప్రస్తావించి, అభినందించారు. తోడాసం కైలాష్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఏఐ టూల్స్ సాయంతో ఆదివాసీల భాషల్లో ఒకటైన కొలామీ భాషలో పాటలు రూపొందించడం అద్భుతం అని పీఎం కీర్తించారు. కొలామీతో పాటు మరిన్ని ఆదివాసీ భాషల్లో పాటలు రూపొందించడానికి కైలాష్ ప్రయత్నిస్తున్నారని, ఆదివాసీ భాషలను కాపాడే చర్యల్లో ఇది కొత్త మలుపు అని అన్నారు. మన అవసరాలను తీర్చగలిగేలా కొత్త టెక్నాలజీలను వినియోగించుకోవాలని పీఎం ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 25:- (వార్త మిర్రర్)వరంగల్, ఖమ్మం, నల్లగొండ శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు మిర్యాలగూడ పట్టణంలో రెండు పోలింగ్ కేంద్రాలైన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం, జిల్లా పరిషత్ బకాల్వాడ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను సెక్టోరియల్ ఆఫీసర్, మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు, ఒన్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి.నాగార్జున మంగళవారం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం హరిబాబు అడవిదేవులపల్లి, దామరచర్ల మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను దామరచర్ల తాసిల్దార్ జవహర్, హరిబాబు పరిశీలించారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కెమెరా నిఘాలో పోలింగ్ జరగనుందని ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో తాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, బల్బులు, ఫ్యాన్స్ లేని చోట ఏర్పాటు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. పోలింగు కేంద్రాల వద్ద పోలీస్ భారీ బందోబస్తు, 144 సెక్షన్ అమలులో ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. వారి వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఠాకూర్ రామకృష్ణలున్నారు.

## మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అండ

### - బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ నాయకులు ఆర్థిక సాయం





కల్వకుర్తి కడ్తాల్ ఫిబ్రవరి 25 వార్త మిర్రర్ ప్రతినిధి:-కడ్తాల్ మండలంలో పలు మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ తోపాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఆర్థిక సాయం అందించారు. ముందుగా కడ్తాల్ మండల కేంద్రంలో మంగళవారం మరణించిన మంకీ మైసమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఇటీవల మరణించిన కిష్టమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మైసమ్మ, కిష్టమ్మ కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ రూ"5000 రూపాయలు చొప్పున రూ " 10000 రూపాయల ఆర్థిక సాయం అందించగా, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ కూడా రెండు కుటుంబాలకు రూ" 10,000 ఆర్థిక సాయం అందించారు. మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి మైసమ్మ కుటుంబానికి రూ"5,000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఇటీవల పలు ప్రమాదాల్లో గాయపడిన కూకుంట్ల శ్రీను, బోసు రాఘవేందర్ లను మండల బీఆర్ఎస్ నాయకులు పరమర్శించారు. అనంతరం వారికి రూ"15 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ కేశని మహేష్ చేకూరి మహేష్ క్యామ వెంకటేష్ సిద్దిగారి వెంకటేష్ అంజి శ్రీకాంత్ సురేష్ రాజా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

కల్వకుర్తి ఫిబ్రవరి 25 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలంలోని పంజుగుల ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ రోజు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఎంతో ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠశాలలో చదివే విద్యార్థులే ఉపాధ్యాయులుగా తయారై చక్కగా బోధన చేయడం జరిగింది.స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులని ఉపాధ్యాయులుగా ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్తులో ఉన్నతమైన లక్ష్యాలకు చేరుకుంటారని, ఉపాధ్యాయ వృత్తిలోని కష్టసుఖాలను విద్యార్థులు తెలుసుకుంటారని ప్రతి సంవత్సరం కూడా పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య గౌడ్ గారు తెలిపారు.ఈరోజు పాఠశాల విద్యార్థులు చక్కగా వారి విధులను నిర్వహించడం సంతోషకరమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఈ ఒక్కరోజు ప్రధానోపాధ్యాయులుగా మల్లికా, ఎంఈఓ సుజిత్ కుమార్, డీఈవోగా వర్ధన్, జిల్లా కలెక్టర్గా కిషోర్ తో పాటు 26 మంది పిల్లలు ఉపాధ్యాయులుగా ఉపాధ్యాయ వృత్తిని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి. వెంకటయ్య , మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాలెపు కొండల్ ,గ్రామ కార్యదర్శి గుత్తి కృష్ణ , తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ స్రవంతి, పాఠశాల ఉపాధ్యాయ బృందం రామేశ్వరయ్య, ఆంజనేయులు , ఉమాదేవి, శివకుమార్, వైడూర్య , మురళి పాల్గొన్నారు.



## భ్రమరాంబ కేతమ్మ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం లో బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

భువనగిరి మండలం హనుమపురం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని మరియు శ్రీ భ్రమరాంబ గీతమ్మ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన.బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఈ సందర్భంగా ఆలయ కమిటీ నాయకులు ర్యాకల శ్రీనివాస్ కు సాధర స్వాగతం పలుకు ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ పూజారుల ఆశీర్వాదాలు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## అహం విడిస్తే అంతా శివోహమే.

### శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి,ఫిబ్రవరి 25.

నేను, నాది, నా వల్లే అనే అహం భావన విడిచిపెట్టి మనస్ఫూర్తిగా రుద్ర ధ్యానం చేస్తే అంతా శివోహమేనని శృంగేరి శారదా పీఠ ఆస్థాన పౌరాణికులు డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో శ్రీలింగ మహాపురాణ సప్తాహం ముగింపు మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, పురాణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజుల ఆధ్వర్యంలో గురువందనం కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రవచనం చెప్పిన మహేశ్వర శర్మను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ముగింపులో భాగంగా మహేశ్వరశర్మ మాట్లాడుతూ దక్ష ప్రజాపతి యజ్ఞం తలపెట్టి శివున్ని అవమానించాలని చెడు ఆలోచనతో నష్టపోయిన కథను వివరించారు. ఎవరైతే ఆ పరమేశ్వరునికి వ్యతిరేకంగా ఆలోచిస్తారో, వ్యవహరిస్తారో వారికి ఓటమి తథ్యమన్నారు. రుద్రుని నమ్ముకున్న వారికి అంత శుభమే జరుగుతుందని, అందుకే ఐశ్వర్యాన్ని, శుభాన్నిచ్చే ఈశ్వరున్ని శంకరుడని పిలుస్తున్నామని వివరించారు. కోరుట్ల సనాతన ధర్మ ప్రచార సమితి తలపెట్టిన అష్టాదశ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞంలో భాగంగా జూలై 4వ తేదీ నుండి 10వ తేదీ వరకు 3వ



పురాణ ప్రవచన సప్తాహంగా 'శ్రీనారద మహాపురాణం' చెప్పబడుతుందని మహేశ్వరశర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోరుట్ల బ్రాహ్మణ సంఘ ఆధ్వర్యంలో అధ్యక్షులు పాలెపు రామకృష్ణశర్మ నేతృత్వంలో నిర్వహించిన రుద్రాభిషేకంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివ లింగానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మహా అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 12వందల మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నీలి కాశీనాథ్, డాక్టర్ గంద్ర దిలీప్ రావు, వొటారి చిన్న రాజన్న, శక్కరి వెంకటేశ్వర్, ఒడ్నాల రామారావు, పొద్దుటూరి జలంధర్, వనపర్తి చంద్రం, మేడి కిషన్, రాచమడుగు శ్రీనివాసరావు, లింగ రాజు, నీలి శ్రీనివాస్, కొత్త వాసు, పల్లెర్ల మహేందర్, కటకం సదాశివ్, రాజేశ్వర్, రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### పోటీ పరీక్షల నిరుద్యోగులకు మధ్యాహ్న భోజనం అందించడం అభినందనీయం

### ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 25:-( వార్త మిర్రర్)ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు ముఖ్యంగా పేదలు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో మిర్యాలగూడ లయన్స్ క్లబ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ స్టార్ హాస్పిటల్స్ మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే బిఎల్ఆర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు లయన్స్ క్లబ్, రైస్ మిల్లర్స్ సేవాకార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. హాస్పటల్ యాజమాన్యం వేలాది రూపాయలతో కూడిన వైద్య పరీక్షలను ఉచిత శిబిరాలు నిర్వహించి చేయడం అభినందనీయమన్నారు.పట్టణంలోని ఎంఆర్సిఆర్ స్మారక గ్రంథాలయంలో ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువతలో చాలామంది నిరుపేద కుటుంబాలకు చెందిన వారే ఉన్నారని మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి సహకరించలని రైస్ మిల్లర్స్ కు కోరగా మిల్లర్స్ అసోసియేషన్ సానుకూలంగా స్పందించి ప్రతిరోజు మధ్యాహ్నం సమయంలో భోజనం అందిస్తామన్నారు. శిబిరంలో బిపి, ఇసిజి పరీక్షలు చేయించుకున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు నార్మల్ ఫలితాలు వచ్చాయి. శిబిరంలో ఏర్పాటు చేసిన విభాగాలను ఆయన పరిశీలించారు. రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, లయన్స్ క్లబ్ మిర్యాలగూడ అధ్యక్షుడు కర్నాటి రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి



రేపాల మధుసూదన్, స్థానిక మిల్లర్స్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఘంట అశోక్ రెడ్డి, లింగయ్య, కోశాధికారి చిల్లంచర్ల శ్రీనివాస్, హాస్పిటల్ సిఓఓ భాస్కర్ రెడ్డి, డాక్టర్లు ఎం.ప్రవీణ్, ఎం.కృష్ణా, రామకృష్ణప్రసాద్, కె.అనిత, కళ్యాణ్, వంశీ, శ్రీనివాస్ రెడ్డి, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ డైమండ్ మాసెట్టి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ మిర్యాలగూడ అధ్యక్షులు లింగయ్య, గుడిపాటి నవీన్, క్లబ్ కార్యదర్శి జొన్నలగడ్డ మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకుడు షేక్ అబ్దుల్లా, ఎంఎ.సలీం, గుండా గోపాలకృష్ణ, కె.అనంతరెడ్డి, ఏచూరి మురహరి, భాగ్యలక్ష్మి, బిఎం.నాయుడు, పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లా, మిర్యాలగూడ నియోజకవర్గం లోని ప్రసిద్ధ సంగమ క్షేత్రమైన వాడపల్లిలోని శ్రీ మీనాక్షి అగస్తేశ్వర స్వామి,



శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాలు, అడవిదేవులపల్లి మండలంలోని కృష్ణ తీరం వెంట బౌద్ధంపాడులో ఉన్న శివ పంచాయతన ఆలయాలు, వేములపల్లి మండలంలోని ఆమనగల్లు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం, మిర్యాలగూడ పట్టణంలో ఉన్న శివాలయాలను అధికారుల పర్యవేక్షణలో ఆలయ కమిటీ సభ్యులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. కృష్ణ తీరంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. మిర్యాలగూడ పట్టణంలో బోటింగ్ పార్కులోని చాయ రామలింగేశ్వర స్వామి ఆలయం, మెయిన్ బజార్ లో గల శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ దేవి సమేత మల్లికార్జున స్వామి ఆలయం ( శివాలయం)లో లోక కళ్యాణం కోసం స్వామి వారికి నిర్వహించే శాంతి కళ్యాణ మహోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ బండారు కుశలయ్య తెలిపారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం తెల్లవారుజామునుండి అభిషేకాలు ప్రారంభమయ్యాయని, రాత్రి ఏడు గంటల నుండి ఆంధ్ర నాట్యమండలి వారి ప్రదర్శన కార్యక్రమం నటరాజ సంగీత కళా పీఠం శివాలయం నాట్య గురు భూషణ్ మారెళ్ళ వేణుగోపాలశర్మ చే ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రాత్రి 10-30 గంటలకు శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ దేవి సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణం శివాలయం అర్చకులు వెల్లటూరి అంజిబాబు, ఉమా మహేష్, పురోహిత మిత్ర భైరవభట్ల లక్ష్మీనారాయణ శర్మచే నిర్వహించబడతాయని తెలిపారు. కన్నుల పండుగగా నిర్వహించనున్న కళ్యాణ మహోత్సవ వేడుకలను ప్రతి ఒక్కరు తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ నెల 27న ఎస్విటి. అగ్రో ఇండస్ట్రీస్ యాజమాన్యం వారిచే అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఆయన వెంట ఉత్సవ కమిటీ



సభ్యులు బొగ్గరపు మట్టయ్య, జయిని రవి, ఏచూరి లక్ష్మీనరసింహారావు ఉన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని శివాలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్నాయి. అడవిదేవులపల్లి పంచాయతన ఆలయాల విశిష్టత అడవిదేవులపల్లి మండలంలో తెలుగు రాష్ట్రాలలో అరసవెల్లి తర్వాత సూర్యదేవాలయం కలిగిన ఏకైక ప్రాంతం ఇక్కడ ఉంది. ఒకప్పుడు బౌద్ధులకు ఆరామంగా విరాజిల్లిన ఇక్కడకి ప్రతి పర్వదినంలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు చేరుకొని పుణ్యస్నానాలు ఆచరించి దైవ దర్శనం చేసుకుంటారు. ఈ రెండు క్షేత్రాలకు చేరుకునేందుకు బస్సు, రైలు మార్గాలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అన్ని సౌకర్యాలతో ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.



## మహాశివరాత్రి సందర్భంగా ఆలయాల వద్ద పారిశుద్ధ్య పనులను చేపట్టాం

మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ మిర్యాలగూడ , ఫిబ్రవరి 25:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలో ఈ నెల 26న మహాశివరాత్రి వేడుకల సందర్భంగా మెయిన్ బజారులోని శివాలయం, చైతన్యనగర్ బోటింగ్ పార్కులోని చాయరామలింగేశ్వర స్వామి ఆలయం తదితర ఆలయాల ఏర్పాట్లు చేసినట్టు మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ మంగళవారం విలేఖరులకు తెలిపారు. ఆయా ఆలయాల వద్ద ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేస్తున్నామని, బ్లీచింగ్ పౌడర్ దారులకు ఇరువైపులా చలామని తెలిపారు. ఆలయాల సమీపంలో చెత్తా చెదారం పేరుకో పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించామని తెలిపారు. ఆయా ఆలయాల దారుల్లో వీధి దీపాలు ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా శనివారం నుండి రంజాన్ మాసం ఉపవాసాలు ప్రారంభం కానున్నవని ఆయా మస్జిదుల వద్ద పారిశుద్ధ్య పనులు చేయాలని ఆదేశించామని తెలిపారు. ఆస్తి పన్ను వసూలు ఇప్పటివరకు 27 శాతం జరిగిందని ఆయన తెలిపారు. ఆయన వెంట డిఇఇ వెంకన్న, టీపిఓ సోమయ్య, టిపిఎస్ అంజయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి ఉన్నారు.





## ఘనంగా గాయత్రి ఒకేషనల్ కళాశాలలో వీడ్కోలు సమావేశం

దేవరకొండ ఫిబ్రవరి 25 వార్త మిర్రర్ :

దేవరకొండ పట్టణం లోని గాయత్రీ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. మంగళవారం నాడు కళాశాలలో జరిగిన వీడ్కోలు సభలో సీనియర్, జూనియర్ విద్యార్థులు సరదా గడిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ కేతావత్ కాస్న నాయక్ మాట్లాడుతూ చదువు చెప్పిన గురువులను, తోటి విద్యార్థులను ఎన్నటికీ మరువరాదని సూచించారు. ఉన్నత చదువులు చదివి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.విదార్థులు ఎప్పటికప్పుడు కొత్తవిషయాలను తెలుసుకోవాలన్నారు. చదువు పట్ల ఎక్కువ శ్రద్ధ చూపించాలని సూచించారు. మధురానుభూతులతో వెళ్తున్నామని కొంతమంది, మంచి భవిష్యత్తు నిర్ధేశంతో వెళ్తున్నామని మరి కొంతమంది విద్యార్థులు తమ అనుభూతులను వ్యక్తం చేసి తోటి విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు, యాజమాన్యంతో ఆనందంగా గడిపారు. విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాల్లో విద్యార్థుల నాట్యాలు చూపరులను ఎంతగానో ఆకర్షించాయి. కార్యక్రమంలో కరెస్పాండంట్ వెంకటయ్య యాదవ్, కాలేజీ ఫాకల్టీ మెంబెర్స్ రమేష్, రమేష్,గోపి, సరిత, హామీద, రేష్మ, రమేష్ నాయక్, కిరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..



## యాదాద్రి జిల్లా ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

## శంకరుడు లింగరూపంలో ఆవిర్భవించిన రోజు - డా,ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలుతెలిపిన.భువగిరిమండలం తాజ్ పూర్ గ్రామ త్రిలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ సందర్భంగా మాట్లాడుతూ మహాశివరాత్రి హిందువులు ఆచరించే ఒక ముఖ్యమైన పండుగని. ఇది శివపార్వతుల వివాహం జరిగిన రోజుగా ఈరోజు రాత్రి శివుడు తాండవం చేసే రోజుగా పూర్వీకులు చెప్తారని అన్నారు, ఈ పవిత్ర మహాశివరాత్రి రోజు యాదాద్రి జిల్లా ప్రజలు సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఉపవాసాలతో శివ నామస్మరణలు పలుకుతూ మహాశివరాత్రి ఘనంగా నిర్వహించాలని తెలిపారు

## పెద్దగుమ్మడంలో నిద్రిస్తున్న మహిళ దారుణ హత్య

పీ. ఏ. పల్లి ఫిబ్రవరి 25 వార్త మిర్రర్ :నల్గొండ జిల్లా దేవరకొండ నియోజక వర్గం



పీఏ పల్లి మండలం పెద్ద గుమ్మడం గ్రామంలో సోమవారం అర్ధరాత్రి మహిళను హత్య చేసిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు గుడిపల్లి ఎస్సై నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం పెద్ద గుమ్మడం గ్రామానికి చెందిన కుట్ర లక్ష్మమ్మ (45) ఇంట్లో నిద్రిస్తుండగా అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు మేడపై, తల భాగంపై నరికి హత్య చేశారు. హత్య చేసి దుండగులు పరారయ్యారు. భార్య కావడంతో ఏమి తోచక సత్తయ్య పురుగుల మందు సేవించాడు. విషయాలు తెలుసుకున్న గుడిపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. భర్త సత్తయ్యను పురుగుల మందు సేవించడంతో 108 సహాయంతో హాస్పిటల్ కు తరలించారు. కొండమల్లేపల్లి సర్కిల్ ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు కొనసాగుతుంది. పలుకోణలలో హత్యకు గల కారణాలను సేకరిస్తున్నారు.పెద్ద గుమ్మడం గ్రామంలో గత ఆరు నెలల క్రితం దళిత యువకున్ని హత్య చేశారు. ఇంకా ఆ కేసు కు సంబంధించిన పూర్తి వివరాలు తెలియలేదు. పెద్ద గుమ్మడం లో నిత్యం ఏదో ఒక ఘర్షణలు జరుగుతుంటాయి. పోలీస్ స్టేషన్ లో కేసులో ఆయన సంఘటనలు కూడా కాలేకపోలేదు. పోలీసుల భయం లేకపోవడంతో పెద్ద గుమ్మడం లో నేర సంఘటనలో జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పెద్దగుమ్మడం గ్రామం గుడిపల్లి స్టేషన్ కి 30 కిలోమీటర్ల దూరంలో ఉండటం కృష్ణా పరివాహక ప్రాంతం కావడం ఇలాంటి సంఘటనలు జరగడంతో గ్రామం ఉలిక్కిపడుతుంది. హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## హర్యానా రాష్ట్ర ప్రభుత్వ అడ్వకేట్

## జనరల్ శెట్టి ఉదయ్ సాగరని మర్యాదపూర్వకంగా కలిసిన

### తెలంగాణ రాష్ట్ర సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

దేశ రాజధాని న్యూఢిల్లీలోని హర్యానా రాష్ట్ర ప్రభుత్వ అడ్వకేట్ జనరల్, బోట్స్ దేశ రాయబారి, సుప్రీంకోర్టు అడ్వకేట్ శెట్టి ఉదయ్ సాగరను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన. తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర. తెలంగాణ రాష్ట్రంలోని సగరుల స్థితిగతులు. ప్రభుత్వం ముందు పెట్టిన డిమాండ్లపై చర్చించి. ఈనెల 16వ తేదీన నాగర్ కర్నూల్ లో జరిగిన సగర శంఖారావం బహిరంగ సభ సక్సెస్ పై రాష్ట్రంలో జరుగుతున్న బీసీ కులగరణ పై పలు అంశాలపై మాట్లాడినట్టు తెలిపారు



## అంగరంగ వైభవంగా 51,వ

## వార్షికోత్సవం మహాశివరాత్రి మహోత్సవం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 25

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని మహాశివరాత్రి మహోత్సవముల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో గణపతి పూజా,నవగ్రహ మండపారాధన,శివ పార్వతులకి అభిషేకం, ధ్వజారోహణ,కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రామాలయ గుడి చైర్మన్ బొబ్బిల్ల మురళి,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం,మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్, బొడిగె బాలకృష్ణ,నాయకులు మొగుదాల రమేష్,గుజ్జుల సురేందర్ రెడ్డి, ఆవుల యేసు,మునుకుంట్ల సత్యనారాయణ, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,చెరుకు లింగస్వామి, ఊడుగు మల్లేష్ ఉప్మాగుల రమేష్,చిలువేరు శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

# శివాజీని తీర్చిదిద్దిన తల్లి జిజియా బాయ్ లాగా ప్రతి తల్లి ఉండాలని ఆశించారు.

### గ్రీన్ గ్రోవ్ చైర్ పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి జ్యోతి







వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 25 గ్రీన్ గ్రోవ్ పాఠశాల దశమ వార్షికాలు పూర్తిచేసుకుని 11వ సంవత్సరంలోకి అడిగిడుతున్న వేళ 24 ఫిబ్రవరి2025 చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని సోమవారం రోజున ఎస్ఎం రెడ్డి గార్డెన్స్ లో గ్రాండ్ గా కల్చరల్ ఫెస్ట్ నిర్వహించబడినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ లక్ష్మీకాంత్ రెడ్డి జనరల్ సెక్రెటరీ ధర్మ జాగరణ షా సంయోజక్ మండల విద్యాధికారి గురువా రావు ప్రముఖ సినీ సీరియల్ కళాకారిని శ్రీమతి రాగిణి ప్రముఖ సినీ ఆర్టిస్ట్ వేణు శ్రవణ్ అనిల్ రెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవ సలహాదారు బండి అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మీ కాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యా విధానం ఏ విధంగా ఉందో తెలియజేస్తూ, విద్యార్థులకు కేవలం మార్కులతో కూడిన భట్టి చదువు అవసరం లేదని విలువలతో కూడినటువంటి విద్యను అందించాల్సిన అవసరం ఎంతగానో ఉందని తెలియజేశారు, ప్రాశ్చాత్య సంస్కృతులు భారత సంస్కృతి పై దాడి చేస్తున్నాయని వాటి నుండి తమ పిల్లలను కాపాడుకుంటూ తల్లిదండ్రులు మెల గాలని విద్యార్థుల ఎదుగుదలలో తల్లి పాత్ర ప్రముఖమైనదని తెలియజేశారు. శివాజీని తీర్చిదిద్దిన తల్లి జిజియా బాయ్ లాగా ప్రతి తల్లి ఉండాలని ఆశించారు. వారు ఉపన్యసించిన సత్వర్తన రీతులు కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులను విద్యార్థులను ఎంతో ఆకట్టుకున్నది సినీనటి రాగిణి మాట్లాడుతూ పాఠశాల వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అమోఘంగా ఉన్నాయని తెలిపారు అదేవిధంగా శ్రీమతి రాగిణి ప్రదర్శించిన కూచిపూడి నృత్యం వీక్షకులను పరవశులను చేసింది. ఎంఈఓ గురువా రెడ్డి మాట్లాడుతూ రాబోయే పరీక్షలకు సిద్ధంగా ఉండాలని ఒత్తిడి లేని విద్యతోనే విజయాలు సాధ్యమని తెలియజేశారు.వ్యాఖ్యాత ఆర్టిస్ట్ శ్రీ వేణు శ్రవణ్ గారు అందరినీ అలరించే విధంగా తన మాటలతో ఆకట్టుకుంటూ కార్యక్రమాన్ని విజయతీరాలకు చేర్చారు,బండి అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ యొక్క లక్ష్యం లాభాపేక్ష కాదని విద్యార్థులకు ఉన్నతమైనటువంటి చక్కని విద్యను అందించాలన్నదే అని తెలియజేశారు. గ్రీన్ గ్రోవ్ పాఠశాలల చైర్ పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు, చక్కనైన వేషధారణతో చిన్నారుల అద్భుతమైన నృత్యాలతో ప్రాంగణమంతా కనుల పండుగగా మైమరిపించే విధంగా మారిపోయింది. గ్రీన్ గ్రోవ్ పాఠశాలల డైరెక్టర్ ఎస్ లక్ష్మీ కల్చరల్ ఫెస్ట్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయుటలో సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు తదితరులు పాల్గొన్నారు...




## ట్రాఫిక్ సిఐ కి వినతి

## పత్రం అందజేసిన డివైఎఫ్ఐ నాయకులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 25 చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నుండి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలప్రాణాలను కాపాడాలని ట్రాఫిక్ సీఐ విజయమోహన్ కు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మెమోరడంఅందించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ మాట్లాడుతూ వలిగొండ ఎక్స్ రోడ్డు,తంగడపల్లి చౌరస్తా,చౌటుప్పల్ బస్ స్టాండ్ సర్కిల్లో ఇరువైపులా ట్రాఫిక్ కానిస్టేబుళ్లను ఏర్పాటు చేయాలని వలిగొండ ఎక్స్ రోడ్డు, తంగడపల్లి చౌరస్తా, చౌటుప్పల్ బస్ స్టాండ్ సర్కిల్లో జీబ్రా లైన్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఉదయం 7 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ట్రాఫిక్ సిబ్బందిని నియమించాలని అన్నారు. అదే విధంగా పండుగ సమయాలలో, అదనపు ట్రాఫిక్ సిబ్బందిని నియమించాలని అన్నారు రోడ్డు ప్రమాదాల నుండి ప్రజలను రక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ,జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖయ్యూమ్,నాయకులు రత్నం శ్రీకాంత్, పల్లె శివకుమార్, నేరడి మహేష్, ఖాసీం పాల్గొన్నారు



## స్వల్పంగా పెరిగిన బంగారం

## ధరలు.. హైదరాబాద్?లో తులం ఎంత ఉందంటే.

పెళ్లిళ్ల సీజన్?లో బంగారం ధరలు మహిళలకు షాకిస్తున్నాయి. ఇప్పుడిప్పుడే తెలుగు రాష్ట్రాల్లో పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కాగా.. అప్పుడే పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి. రోజు రోజుకీ బంగారం ధరలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలోనే పసిడి కొనాలంటే సామాన్యులు వెనకుడుకు వేయాల్సి వస్తుంది. మరీ ఈరోజు బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసా.. పెళ్లిళ్ల సీజన్ ప్రారంభమైంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో పెళ్లిళ్లు జరుగుతుండగా.. అటు పసిడి ధరలు సైతం పెడుతున్నాయి. ఇటు పెళ్లిళ్ల సీజన్ రావడంతో బంగారం ధరలకు మరింత రెక్కలు వచ్చాయి. రోజు రోజుకీ బంగారం ధరలలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మహిళలకు షాకిస్తూ ఈరోజు ఉదయం పసిడి ధరలు స్వల్పంగా పెరిగాయి. గడిచిన మూడు రోజుల్లో రూ.500 మేరకు పెరిగిన పసిడి ధర.. ఇప్పుడు మరింత పెరిగి 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.88,100కు చేరింది. ఈరోజు ఉదయం దేశీయ మార్కెట్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందామా. అలాగే తెలుగు రాష్ట్రాలతోపాటు దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలలో మార్పులు జరిగాయి. దేశీయ ప్రధాన మార్కెట్లో ఈరోజు ఉదయం 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.88,100 ఉండగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.80,760కు చేరింది.తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు..హైదరాబాద్?లో నిన్న 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 88,090కు ఉండగా.. ఈరోజు ఉదయం10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.88,100కు కొనసాగుతుండగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.80,760కు చేరింది. అటు నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, విజయవాడ, విశాఖపట్నం, నెల్లూరులో ఇవే ధరలు కొనసాగుతున్నాయి.దేశంలోని నగరాల్లో బంగరం ధరలు.. దేశీయ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.88,250 వద్ద కొనసాగుతుండగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ. 80,910కు చేరింది. అలాగే ముంబైలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.88,100 ఉండగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ. 80,760 వద్ద కొనసాగుతుంది. పుణేలో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.88,100 వద్ద ఉండగా.. 0 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.80,760 వద్ద కొనసాగుతుంది.




## క్రిప్టో కరెన్సీ మాటున

## భారీ మోసం.. దేశంలోని 60 చోట్ల సీబీఐ దాడులు

ఓ గ్యారంటీలేదు. ప్రభుత్వాల మద్దతు లేదు. బ్యాంకుల సపోర్ట్ లేదు. అయినా సరే దాని దూకుడు ముందు వజ్రం కూడా వెలవెలబోతోంది. దాని ఊపు ముందు.. బంగారం కూడా ఉసూరుమంటోంది. అరపైసాతో మొదలైన దాని ప్రస్తానం.. కోట్లరూపాయలకు చేరుతోంది. కంప్యూటర్లో పుట్టిన డిజిటల్ కరెన్సీగా ఎదిగి.. ఇప్పుడు ప్రపంచాన్నే శాసిస్తోంది.కనిపించవు కానీ%శా%కాసులు కురిపిస్తాయి. డబ్బులు ఉన్నట్లే అనిపిస్తాయి కానీ ఉండవు. చేత్తో తాకలేము, పర్సులో పెట్టుకోలేము. ఒక్క కాయిన్ సంపాదిస్తే, సాధిస్తే లైఫ్ సెటిల్..అంతే.. కన్ఫ్యూజింగ్ గా ఉన్నా క్రిప్టో కరెన్సీ అంటే ఇదే. క్రిప్టో వరల్డ్ లో సరికొత్త రికార్డులు క్రియేట్ చేస్తోంది. అన్ని రికార్డులను చెరిపేసి దూసుకెళుతోంది. ఈ నేపథ్యంలోనే అనుమానం వచ్చిన సీబీఐ రంగంలోకి దిగింది. దీని వెనుక జరుగుతున్న అసలు మోసాన్ని బట్టబయలు చేసింది.క్రిప్టోకరెన్సీ మోసానికి సంబంధించిన కేసుల్లో దేశవ్యాప్తంగా 60 చోట్ల సీబీఐ దాడులు చేసింది. ఢిల్లీ %చీజ=%, పూణే, చండీగఢ్, నాందేడ్, కొల్హాపూర్, బెంగళూరు సహా దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో ఈ దాడులు జరుగుతున్నాయి. నకిలీ వెబ్‌సైట్‌లు మరియు ఆన్‌లైన్ మోసం ద్వారా ఈ స్కామ్ జరిగినట్లు సీబీఐ గుర్తించింది. ఇందులో నిందితులు ప్రధాన క్రిప్టో ఎక్స్చేంజ్ వెబ్‌సైట్‌లను అనుకరించడం ద్వారా ప్రజలను మోసం చేసినట్లు నిర్ధారించారు.ఈ క్రిప్టోకరెన్సీ స్కామ్ 2015లో ప్రారంభమైంది. అమిత్ భరద్వాజ్ (మరణించిన వ్యక్తి), అజయ్ భరద్వాజ్, వారి ఏజెంట్లు దీనిని నిర్వహించారు. ఈ వ్యక్తులు %+ఖఉఅదీఙఎశీఱఅ% పేరుతో అనేక ఇతర పేర్లతో వెబ్‌సైట్‌లను సృష్టించారు. పోంజీ పథకం కింద ప్రజలను క్రిప్టోకరెన్సీలో పెట్టుబడి పెట్టేలా చేశారు. ఈ వెబ్‌సైట్‌లన్నీ వేరియబుల్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా నిర్వహించినట్లు సీబీఐ అధికారులు నిర్ధారణకు వచ్చారు.ఈ పథకంలో 18 నెలల పాటు బిట్‌కాయిన్‌లో పెట్టుబడి పెట్టమని పెట్టుబడిదారులను కోరారు. దానికి ప్రతిగా వారు 10 శాతం రాబడిని ఇస్తామని హామీ ఇచ్చారు. పెట్టుబడిదారులు ఎక్స్ఛేంజీల నుండి బిట్‌కాయిన్‌ను కొనుగోలు చేయమని, క్లౌడ్ మైనింగ్ కాంట్రాక్టుల ద్వారా గెయిన్‌బిట్‌కాయిన్‌తో పెట్టుబడి పెట్టమని ప్రోత్సహించారు.

## మీ సొంతింటి కల నెరవేరేందుకు

## అద్భుతమైన వేదిక టీవీ9 స్వీట్ హోమ్ ఎక్స్‌పో

%ుఎ9 ాషవవ్ నశీఎవ =ఖశ్రీ జుర్ఘ్వ ఖఅస ×త్వతీఱశీతీం జుఇజూశీ%: సంపాదించే ప్రతీ ఒక్కరూ ఎంతో కొంత పొదుపు చేయాలని భావిస్తుంటారు. దీంతో డబ్బును వివిధ రంగాల్లో ఇన్వెస్టమెంట్లు చేస్తుంటారు. ఇలాంటి వాటిలో రియల్ ఎస్టేట్ మొదటి వరుసలో ఉంటుంది. ఇందులో పెట్టుబడి పెట్టిన వారు నష్ట పోయిన సందర్భాలు లేవని చెబుతుంటారు.. దశాబ్ద కాలంగా మీ రియల్ ఎస్టేట్ కలలకు దిక్సూచి గా వున్న టీవీ9 స్వీట్‌హోమ్ మళ్ళీ మీ ముందుకు వచ్చేసింది. హైటెక్ సిటీలో జరిగే ఈ ఎక్స్‌పోకి వచ్చి మీ సందేహాలన్నీ తీర్చుకోవచ్చు. నచ్చిన ప్రాపర్టీ సెలక్ట్ చేసుకోవచ్చు. హైదరాబాద్‌లో జరగనున్న అతిపెద్ద రియల్ ఎస్టేట్ ఎక్స్‌పో టీవీ9 స్వీట్‌హోమ్. మీ సొంతింటి కలను నిజం చేసేందుకు అద్భుతమైన వేదిక. ఈ ఎక్స్‌పోలో అపార్ట్‌మెంట్లు, ఓపెన్ ప్లాట్లు, విల్లాస్, ఫామ్ ల్యాండ్స్, రెసిడెన్షియల్ %ద% కమర్షియల్ ప్రాపర్టీస్‌పై%శా% మీ ఛాయిస్‌కి చక్కని గైడెన్స్ దొరుకుతుంది. ప్రాపర్టీస్‌కి సంబంధించిన లోన్ సౌకర్యం కూడా ఈ ఎక్స్‌పోలో అందుబాటులో ఉంది.

సంపాదించే ప్రతీ ఒక్కరూ ఎంతో కొంత పొదుపు చేయాలని భావిస్తుంటారు. దీంతో డబ్బును వివిధ రంగాల్లో ఇన్వెస్టమెంట్లు చేస్తుంటారు. ఇలాంటి వాటిలో రియల్ ఎస్టేట్ మొదటి వరుసలో ఉంటుంది. ఇందులో పెట్టుబడి పెట్టిన వారు నష్ట పోయిన సందర్భాలు లేవని చెబుతుంటారు. అందుకే మీ వద్ద డబ్బు ఉంటే ఏదైనా ప్రాపర్టీ కొనుగోలు చేయాలని సూచిస్తుంటారు. ఇల్లు, స్థలం, అపార్ట్‌మెంట్‌లో ఓ ఫ్లాట్.. ఇలా ఏదోఒకదానిలో ఇన్వెస్ట్ చేయాలనే ఆలోచనలో చాలా మంది ఉంటారు. అయితే చాలా మంది డబ్బు ఉంటుంది. కానీ ఎక్కడ పెట్టుబడి పెట్టాలి..? ఎలాంటి మార్గాల్లో పెట్టాలి? ఇలాంటి సందేహాలు చాలా మందిలో వస్తుంటాయి. అలాంటి వారి సందేహాలను నివృత్తి చేసేందుకు %ుఙ%9 తెలుగు ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.2025 మార్చి 22, 23వ తేదీలో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు హైదరాబాద్‌లో స్వీట్ హోమ్ ఎక్స్‌పో నిర్వహిస్తోంది. ఇది రెండు రోజుల పాటు హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో "ఎగ్జిబిషన్ సెంటర్" లో కొనసాగనుంది. హైటెక్స్‌లో జరిగే ఈ ఎక్స్‌పోకి ప్రవేశం ఉచితం. 22, 23 తేదీల్లో జరిగే ఎక్స్‌పోను సద్వినియోగం చేసుకోండి. ఇది హైదరాబాద్‌లో బిగ్గెస్ట్ రియల్ ఎస్టేట్ ఎక్స్‌పో. ఇందులో రియల్ ఎస్టేట్ కు సంబంధించి మీకున్న అన్ని అనుమానాలను క్లియర్ చేసుకోవచ్చు. అలాగే వివిధ రియల్ ఎస్టేట్ కంపెనీల నుంచి సలహాలు, సూచనలు తీసుకోవచ్చు. ఇందులో అపార్ట్‌మెంట్లు, ఫ్లాట్లు, విల్లాలు, ఓపెన్ ప్లాట్‌లు, రెసిడెన్షియల్ కమర్షియల్ ప్రాపర్టీలు ఈ ఎక్స్‌పోలో తెలుసుకునే అవకాశం దక్కించుకోవచ్చు.